# స్పీడ్ బ్రేకర్స్

**వాహనాల వేగాన్ని ని ంత్రించి ప్రమాదాలను నివారించడానికి రోడ్డుమీ స్పీడ్ బ్రేకర్స్ ఎంత అవసరమో, స్త్రీలపట్ల స స్కారహీనంగా, అమ ర్యాదగా, అసభ్యంగా ప్ర ర్తించే 'మగబుద్ధి'ని అడ్డుకోవటానికి స్త్రీలే స్పీ డ్ బ్రేకర్స్‌గా మారవల సిన అవసరం ఎంతైనావు ది!**

★ ★

**ఇ.టి.రామారావు**

''గుడ్‌మార్నింగ్ సర్!''

సెక్షన్ హెడ్ గోవిందరావుని విష్ చేసి రున టేబిల్‌మీదున్న అటెండెన్స్ రిజి స్టర్‌లో సంతకం చేయబోయింది పావని!

గోవిందరావు ఆమెను అడ్డుకుంటూ ' ాడమ్మా పావనీ! ఇప్పుడు సమయం తొమ్మిదిన్నర. మన ఆఫీసు ప ేళలు తొమ్మిదింటికే ప్రారంభం అవు తాయన్న ప్రాథమిక సత్యాన్ని నువ్వు ఏవ త్రం గుర్తించటం లేదు. దీసీజ్ వెరీ బ్యాడ్!'' అన్నాడు.

''సారీసర్! పాపను స్కూల్ దగ్గర దిం పేజాకట్టి రావడంతో కొద్దిగా ఆలస్యం అయింది'' ని బదు లిచ్చింది పావని ముఖం చిన్నబుచ్చుకొని.

గోవిందరావు వ్యంగ్యంగా నవ్వి, ''ఏర ికి ఆరోజా సరి కొత్త కారణాలు చూపించడంలో నువ్వు ాలా ఆరితేరిపో యావు పావనీ! నువ్విలా వారానికి రెండుమూడు రోజులు ఆఫీసుకి ఆలస్యంగా వస్తున్నావని యం.డిగారి దృష్టికి వెళితే ఏం జరుగుతుందో తెలుసా?'' అని ప్రశ్నించాడు.


సెక్షన్‌లోని మిగిలిన స్టాఫ్ అంతా యీ మాటలు వింటూ తనవంకే చూడటం గమనించిన పావనికి కళ్ల నీళ్ల వర్యంతం అయింది.

''సారీసర్! ఇంకెప్పుడూ యిలా జరగనివ్వను!'' అన్నది హీనస్వ రంతో.

కళ తప్పిన ఆమె ముఖం, నీళ్లు నిండిన కళ్లు, వణుకుతున్న గొంతు యివన్నీ గోవిందరావు మనసుని సంతృప్తికీ, సంతోషానికీ గురిచేశాయి!

''సరేలే సంతకం పెట్టు!'' అంటూ అటెండెన్స్ రిజిస్టర్‌ను ఆమె ముందుకు నెట్టాడు.

పావని గబగబా అందులో సంతకం చే తన సీట్లోకి వెళ్లి కూర్చుంది.



దాదాపు పది నిముషాల వరకు ఆమె గుండె దడ తగ్గలేదు. హ్యాండ్‌బాగ్‌లో నుండి వాటర్‌బాటిల్ తీసి గడగడా నీళ్లు త్రాగింది. హ్యాండ్‌కర్చీఫ్ తీసి కళ్లు, ముఖం తుడుచుకుంది. స్వతహాగా చాలా భయస్తురాలు ఆమె! ప్రతి చిన్న సమ స్యకీ ఎక్కువగా టెన్షన్ పడుతుంది. ఆఫీసుకి లేట్‌గా రాకూడదనీ, హెడ్ దగ్గర మాటలు పడకూడదనీ అనేకసార్లు అనుకుంటుంది. కానీ వీలుపడదు. ఇంటిప నిలోనో, పాప స్కూల్ దగ్గరో, సమయానికి బస్సు దొరక్కో ఎక్కడో ఒకచోట ఆలస్యం అవుతుంది. ఎంత ఉరుకుల పరుగుల మీద వచ్చినా పది నిముషాలో, పావుగంటో ఆలస్యం అవుతూనే వుంటుంది. ఇంటిదగ్గర మనిషి సాయం లేకపో వటం వల్లనే పావనికి యీ యిబ్బంది! ఆర్నెల్ల క్రితం పరిస్థితి వేరుగా వుండేది. అప్పుడు పావని భర్త యీ వూళ్లోనే వుద్యోగం చేస్తుండేవాడు. ఇంటిపనిలో ఆమెకు చాలా చేదోడువాదోడుగా వుండేవారు. పావని స్కూల్లో డ్రాప్ చేసే వాడు స్కూటర్ మీద. అతనికి ప్రమోషన్ మీద విజయవాడకి ట్రాన్స్‌ఫర్ కావ డంతో పావనికి కష్టాలు మొదలయ్యాయి!

పావని ఫైల్స్ ముందుకు లాక్కొని వాటి మీదకు దృష్టిసారించింది. అయితే ఎంత వద్దనుకున్నా యిందాక గోవిందరావు చేసిన రగడ గుర్తుకొస్తూనే వుంది ఆమెకి!

'తన ఒక్కదానిపట్లే ఈయనింత క్రూరంగా వుంటాడు. సెక్షన్‌లో చాలామంది అప్పుడప్పుడు లేట్‌గానే వస్తుంటారు. వాళ్లను గురించి పట్టించుకోడు, ఏమీ అనడు. సెక్షన్‌లో వున్న క్లర్కులందరిలో తను సీనియర్! కనీసం ఆ సీనియారిటీకి కూడా విలువ ఇవ్వకుండా నోటికి ఎంతొస్తే అంత మాట్లాడుతాడు. ఆఫీసు పనిలో తనను ఎవ్వరూ వేలెత్తి చూపించలేని విధంగా పనిచేస్తుంది తను. ఎంత పని ఇచ్చినా మారు మాట్లాడ

**అడల్ట్స్ ఓన్లీ కథ! A**

కుండా పూర్తి చేస్తుంది. లంచ్ అవర్లో కూడా అటూ ఇటూ తిరిగే అలవాటు లేదు. ఇవన్నీ యీ మనిషికి కనిపించవు కాబోలు! మాటలతో తనని పదే పదే హింసించి పొందే ఆనందం ఏం తృప్తినిస్తుందో ఈ మనిషికి!''

ఆలోచనలను బలవంతంగా పారద్రోలి పనిలో నిమగ్నమైంది పావని!

★ ★ ★

''నువ్వు చాలా ఎక్స్‌పీరియన్స్‌డ్ అని విన్నాను. నిజమేనా?''

కళ్లద్దాలలో నుంచి పావనిని ఓరగా చూస్తూ అడిగాడు గోవిందరావు.

ఆఫీసులో ఎవరినైనా సరే అలా ఏకవచనంలోనే సంభోదిస్తాడు గోవిందరావు. అతని వయసుని, హోదాని గౌరవించి దాన్ని గురించి ఎవరూ పెద్దగా పట్టించుకోరు.

ఆయన ఏం అడుగుతున్నాడో అర్ధంకాక విస్మయంగా, భయంగా చూసింది పావని!

గోవిందరావు వెకిలిగా నవ్వుతూ, ''అదేనమ్మాయ్! ఈ సెషన్‌లో నువ్వు చాలా ఎక్స్‌పీరియన్స్ సంపాదించావటగా! మరయితే యీ ఫైల్ నిండా ఇన్ని తప్పులేమిటి?'' అని అడిగాడు.

పావని ఆ పేపర్లు తీసుకొని చూసింది. అక్కడక్కడా ఎర్రసిరాతో అండర్‌లైన్ చేసి వున్నాడు గోవిందరావు. తప్పులు దొర్లిన మాట నిజం!

''సారీసర్! మనసు బాగాలేక కాన్‌సెంట్రేషన్ కుదరలేదు. అందుకే తప్పులొచ్చాయి. మళ్లీ తయారుచేస్తాను'' అని ఫైలు అందుకుంది.

''అవున్లే! ఎలా కదురుతుంది కాన్‌సెంట్రేషన్? మీ ఆయనేమో అక్కడెక్కడో విజయవాడలో. నువ్వేమో ఒంటరిగా ఇక్కడ. సహజమే మరి!'' అంటూ పకపకా నవ్వాడు గోవిందరావు. ఆ మాటలు విన్న ఒకరిద్దరు స్టాఫ్ ఆయన నవ్వుతో శ్రుతి కలిపారు. మరిక దరు తమలో తామే ముసిముసిగా నవ్వుకున్నారు.

ఇవన్నీ గమనించిన పావని ముఖం అవమాన గో ఎరుపెక్కింది. ఫైలు అందుకొని వడివడిగా న ని తన సీట్లోకి వెళ్లి కూర్చుంది. లంచ్ అవర్లో బాత్‌రు లో కొద్దిసేపు ఒంటరిగా రోదించిన తర్వాతగాని ు మామూలు మనిషి కాలేకపోయింది.

★ ★ ★

ఉదయం నిద్ర లేచేసరికి ఒళ్లంతా ఒకటే నొ లుగా అనిపించసాగింది పావనికి. తలభారంగా వుండ జ్వరం వచ్చే లక్షణాలు కనిపించసాగాయి.

'ఈరోజుకి ఆఫీసు మానేసి రెస్ట్ తీసుకుంటే అని తలపోసింది ఒక్కక్షణం! అయితే మరుక్షణం ే ఆ ఆలోచనను విరమించుకుంది. ముందుగా లీవ్ ట్టకుండా ఆఫీసుమానేస్తే గోవిందరావు ఎంత రసాభాస స్తాడో ఆమెకు అనుభవపూర్వకంగా తెలుసు. పైగా ఆడిట్ రిపోర్ట్స్ సబ్మిట్ చేయడానికి ఆరోజే ఆఖరిరోజు. దానికి సంబంధించిన పేపర్లన్నీ తన టేబిల్ డ్రాయర్లోనే వున్నాయి.

అందుకని లేచి గబగబా తయారయింది పావని. పాపని కూడా తయారుచేసి స్కూల్ దగ్గర దింపి ఆ తర్వాత ఆఫీసుకి చేరుకుంది.

గోవిందరావుని విష్ చేసి రిజిస్టర్‌లో సంతకం పెట్టి బయలుదేరబోతుండగా, ''ఏమిటంత హడావిడి పావనీ? కూర్చో!'' అంటూ కుర్చీ చూపించాడు గోవిందరావు. ఆయన ముఖం చాలా ప్రసన్నంగా వుంది.

'తుపాను ముందర ప్రశాంతత కాబోలు' అనుకుంటూ ఎదురుగా కుర్చీలో కూర్చున్నది పావని.

గోవిందరావు ఆమె ముఖంలోకి సూటిగా చూస్తూ, ''ఏమిటి పావనీ? కళ్లంతా ఇలా ఎర్రగా వున్నాయేమిటి? రాత్రంతా నిద్రపోలేదా ఏం? మీ ఆయన పూరినించి వచ్చాడేమిటి?'' అని ఫక్కున నవ్వాడు.

పావని సిగ్గుతో బిక్కచచ్చిపోయింది!

''లేదండీ! వంట్లో బాగాలేక రాత్రి సరిగ్గా నిద్రపోలేదు. అందుకే కాబోలు కళ్లు ఎర్రగా వున్నాయనుకుంటాను'' తల వంచుకొని సమాధానం చెప్పింది.

గోవిందరావు తన నవ్వు శ్రుతిని పెంచి, ''అవున్లే! తోడులేకుండా నిద్రపట్టడం కాస్తంత కష్టమే ఈ వయసులో! ఎంతైనా అలవాటయిన ప్రాణం కదా!'' అన్నాడు పావనిని క్రీగంట చూస్తూ!

ఆ చూపులకి వళ్లంతా తేళ్లుజెర్రులు ప్రాకుతున్నట్లు ఇబ్బందిగా ఫీలయింది పావని!

ఇంతలో ఎవరో గోవిందరావు సీటు దగ్గరికి వచ్చి అతన్ని పలకరించడంతో, 'బ్రతుకుజీవుడా' అనుకుంటూ లేచి తన సీటు దగ్గరికి చేరుకుంది పావని!

ఆ మధ్యాహ్నం ఏదో ముఖ్యమైన ఫైలు విషయమై గోవిందరావుతో చర్చిస్తూ ఆయన ఎదురుగా కూర్చుని వుంది పావని! ఆమెతో మాట్లాడుతూనే కళ్లతో ఆమె అందాలను ఆస్వాదిస్తున్నాడు గోవిందరావు.

''అవునూ! ఒక్కసారి కూడా నన్ను మీ యింటికి పిలవలేదేం పావనీ?''

ఠక్కున ప్రశ్నించాడు గోవిందరావు.

పావని బలవంతాన నవ్వు ముఖానికి పులుముకొని, ''నా పనులతోనే నేను సతమతమవుతూ అందరి చేత చివాట్లు తింటున్నాను. ఇంక మీలాంటి వాళ్లని ఇంటికి పిలిచి ఆతిథ్యం యిచ్చేటంత తీరిక, ఓపిక నాకెక్కడివి సార్!''



## అందానికి చిరునామా

అందాలపోటీలంటే అందరికీ ఆసక్తే. అందమైన జవరాళ్ళ నడక, నడత, హొయలు, తళుకుబెళుకులు అన్నీ సౌందర్యోపాసకుల మతిపోగొడతాయి. ప్రపంచ సుందరి పోటీలకోసం స్విమ్‌సూట్‌తో ఫొటోగ్రాఫర్లకు ఇలా ఫోజిచ్చారు పోలెండ్‌కు చెందిన మోనికా గ్రూడా, బల్గేరియాకు చెందిన ఇవాలీయా బెకలావో. మే11న జరగనున్న ఈ పోటీల కోసం ప్యూర్టోరికో దీవి సర్వసన్నద్ధమవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన సందర్శకులతో ఈప్రాంతం కిక్కిరిసిపోతోంది. వివిధ దేశాలనుంచి వచ్చిన మోడల్స్ తమ అందాలతో సందర్శకులకు కనువిందు చేస్తున్నారు.



అన్నది.

''అలాంటి చివాట్లు తప్పించుకోవాలంటే ఆతిథ్యం అనే చిట్కాలు అవసరం అమ్మాయ్!'' అని నవ్వాడు గోవిందరావు. ఆ తర్వాత మళ్లీ తనే, ''ఆతిథ్యం పేరిట పెద్దగా ఏమీ ఆశించనులే! ఏదో కాస్త కాఫీ, కాసిన్ని బిస్కెట్లు'' అన్నాడు.

అతను పరోక్షంగా ఏం చెబుతున్నాడో అర్థమయిన పావనికి ఒళ్లంతా కంపరం పుట్టింది. ఇంతకాలం తనను ప్రతి చిన్న విషయానికీ వేధించడానికి అతని మనస్సులోని యీ దురుద్దేశ్యమే! ముందు తన మనసులో భయం, నిస్సహాయత ప్రవేశపెట్టి ఆ తర్వాత మెల్లిగా తన కోరికను బయటపెడుతు న్నాడు. ఇక తను సహించి లాభం లేదు. పర్యవసానాలు ఏమైనా కానీ, ఈరో జుతో దీనికి ఫుల్‌స్టాప్ పెట్టాలి. మనసులో బలంగా నిశ్చయించుకుంది పావని!

ఆమె మౌనంగా వుండటంచూసి, గొంతు తగ్గించి మెల్లిగా ఆమెకు మాత్రమే వినిపించేలా అన్నాడు గోవిందరావు!

''మీ ఆయన ఎలాగూ వూళ్లోలేడుగా! సాయంత్రం సరదాగా మీ ఇంటికొ స్తాను''

ఈమాట వినడంతో పావనిలో ఆవేశం కట్టలు త్రెంచుకుంది. కోపం, అసహ్యం ఆమెను నిలువెల్లా ముంచెత్తాయి. అంతే! మరుక్షణంలో ఆమె కుడి చెయ్యి గోవిందరావు ఎడం చెంపను బలంగా తాకింది. ఆమె ఎంత గట్టిగా కొట్టిందంటే, ఆ శబ్దానికి సెక్షన్‌లో అందరూ తలెత్తి వాళ్ల వైపు చూశారు. అందరూ ఇటే చూస్తున్నారని గ్రహించిన పావని ఇంక ఆగలేదు. ఆవేశంతో అతని రెండు చెంపలనూ ఎడాపెడా వాయించసాగింది. స్టాఫ్ అంతా పరుగెత్తు కొని వచ్చి ఆ టేబిల్ దగ్గర గుమికూడారు.

''ఏరా రాస్కెల్! ఎంత ధైర్యంగా నీకు? మా ఆయన వూళ్లోలేడని సరదాగా మా ఇంటికొస్తావా? ఆడదంటే అంత నీచభావమా నీకు? నా తండ్రి వయ సుంది నీకు. నాతో సరసాలు కావాల్సివచ్చాయా? నీ కూతురిని కూడా ఇలా ఎవరైనా పిలిస్తే పంపిస్తావా?''

నిప్పులు చెరిగే కళ్లతో గోవిందరావుని నిందిసింది పావని!


జరిగిందేమిటో అందరికీ బోధపడింది. గోవిందరావుని ఛీత్కారంగా చూశారు. పావని కొలీగ్ రాజ్యలక్ష్మి ఆమెను దూరంగా తీసుకెళ్లే ప్రయత్నం చేసిందిగాని, పావని అక్కడి నుంచి కదలలేదు.

గోవిందరావు ముఖం నెత్తురుచుక్క లేనంత తెల్లగా పాలిపోయింది. అవమా నభారంతో తలవంగిపోయింది. పావని ఇలా తిరగబడుతుందనీ, నలుగురిలో తనను అవమానం పాలు చేస్తుందనీ ఏమాత్రం వూహించలేదు అతను!

పావనిలో ఆవేశం ఇంకా తగ్గలేదు.

''ఇన్నాళ్లూ ఒక శాడిస్టులాగా ఆఫీసులో నన్ను మానసిక హింసకు గురిచే శావు. ఎంతో ఓపికతో సహించాను, భరించాను. దాన్ని అలుసుగా తీసుకొని ఈరోజు చాలా దూరం వెళ్లావు. సహనానికి కూడా హద్దు అనేది ఒకటుంటుం దని తెలుసుకోలేకపోయావు. నాలుగు గోడల మధ్య బంధించి చావబాదితే పిల్లి కూడా పులిలాగా మారుతుందనే నిజాన్ని గ్రహించలేకపోయావు. ఒక చిన్న జంతువుకే అలా తిరగబడే ధైర్యం, శక్తి వున్నప్పుడు మానాభిమానాలున్న ఆడది భద్రకాళిగా మారుతుందని తెలు సుకో! ఇంకెప్పుడూ, ఎక్కడా ఆడవా ళ్లతో ఇలా ప్రవర్తించకు. ఇది నా హెచ్చ రిక!'' అని అరిచింది.

ఈ విషయం కంపెనీ ఎం.డి.గారి దృష్టికి వెళ్లిన మరుసటిరోజే గోవిందరా వుని ప్రక్క రాష్ట్రంలో వున్న బ్రాంచికి ట్రాన్స్‌ఫర్ చేస్తున్నట్లు ఆర్డర్లు వెలువ డ్డాయి!




ఇదోరకం స్పీడ్ బ్రేకర్.

★ ★ ★

పనిమనిషి సావిత్రి మోకాళ్ల మీద కూర్చుని కూనిరాగాలు తీస్తూ తడిగుడ్డతో బెడ్‌రూం తుడుస్తూ వుంది. ఏదో వెదుకుతున్నట్లు నటిస్తూ ఆ గదిలోనే తచ్చా డుతున్నాడు కుమార్! అతని కళ్లు దొంగచాటుగా ఆమె అందాలను ఆస్వాది స్తున్నాయి. ఆమె నడుం మీది మడత, వంగినపుడు జాకెట్టులో నుండి అర్థన గ్నంగా కనిపిస్తున్న వక్ష సంపద కుమార్‌ని వెర్రెక్కిస్తున్నాయి.

'పని మనిషికి ఇంత గొప్ప అందమా? ఎలాగైనా దీన్ని ఒక పట్టు పట్టాలి!' అని మనసులోనే అనుకున్నాడు.

అతను అలా అనుకోవటం ఇది ఎన్నోసారో! అయితే సరైన అవకాశం కోసం ఎదురుచూస్తున్నాడు కుమార్!

''ఏమండీ! బాబుకి స్నానం చేయించాను. తీసుకెళ్లి వళ్లు తుడవండి. ఈలోగా నేనూ స్నానం చేసి వస్తాను.''

బాత్‌రూంలో నుండి భార్య గొంతు వినిపించి విసుక్కున్నాడు కుమార్! తప్పదన్నట్లు అక్కడినుండి కదిలివెళ్లి భార్య చేతుల్లో నుండి పదినెలల బాబుని అందుకొని తిరిగి గదిలోకి వచ్చాడు.

గది శుభ్రం చేయటం పూర్తిచేసి బయటకు నడుస్తున్న సావిత్రితో, ''సావిత్రీ! ఒక్కసారి బాబుని పట్టుకో! నేను బీరువాలో నుండి టవల్ తీసుకొస్తాను'' అన్నాడు.

సావిత్రి బాబుని అందుకోటానికి చేతులు చాచింది. కుమార్ బాబుని ఆమెకు అందిస్తూ చాలా లాఘవంగా తన చేతివ్రేళ్లని ఆమె ఎదపొంగులకు తగిలిం చాడు.

''పొరపాటున వ్రేళ్లు తగిలాయేమో! పెద్దింటి బాబులకి లేకి బుద్ధులు ఎందు కుంటాయి?'' అని సరిపెట్టుకుంది సావిత్రి! ఆమె మంచిమనసు అంతకు మించి ఎక్కువ ఆలోచించలేకపోయింది.

''సావిత్రీ! నువ్వు సినిమాస్టార్‌లా వుంటావు. తెలుసా?''

టవల్‌తో గదిలోకి వచ్చిన కుమార్ సావిత్రితో నవ్వుతూ అన్నాడు.

సావిత్రి బాబుని మంచం మీద పడుకోబెడుతూ, ''మరీ అంతలా ఏళాకోళా లేంటండీ బాబూ! ఆళ్లతో నాకు పోలికేంటి? నాలుగిళ్లల్లో చాకిరీ చేసుకు బ్రతికే మొరటుదాన్ని'' అని నవ్వి వంటింటివైపు వెళ్లిపోయింది.

ఆమె నవ్వుని గ్రీన్ సిగ్నల్‌గా భావించి పొంగిపోయింది కుమార్ మనస్సు!

ఆ సాయంత్రం కుమార్ ఆఫీసు నుండి ఇంటికొచ్చేసరికి భార్య ఇంట్లోలేదు.

''అమ్మగారు గుడికెళ్లారు బాబూ! రావడం కాస్త ఆలశ్యం అవుద్దేమో అని నన్ను వంటపని కూడా చూసి వెళ్లమంది!'' అని కుమార్‌తో చెప్పింది సావిత్రి!

కలిసొచ్చిన అదృష్టంగా భావించి పొంగిపోయాడు కుమార్! తన కోరిక తీర్చుకోవడానికి లభించిన మంచి అవకాశంగా తలపోసి ఆనందంతో తలమున కలయ్యాడు. ఏదో పనున్నట్లు సావిత్రిని బెడ్‌రూంలోకి పిలిచాడు కుమార్! ఆమె రాగానే బీరువాలో నుండి కొత్త చీరను తీసి ఆమె చేతిలో పెడుతూ, ''ఈ చీర నువ్వు కట్టుకో సావిత్రీ! మీ అమ్మగారికంటే వందరెట్లు అందంగా వుంటావు!'' అన్నాడు.

''ఇంత ఖరీదైన చీర నాకెందుకు బాబూ!'' అని సణుగుతున్న సావిత్రి చేతులలో ఆ చీరను బలవంతంగా పెట్టి ఆమెను దగ్గరకు లాక్కున్నాడు.

''ఇలాంటి చీరలు చాలా కొనిస్తాను సావిత్రీ నీకు! కావాలంటే డబ్బు కూడా ఇస్తాను. నువ్వు నా ఆశ తీర్చాలి!'' అంటూ జేబులో నుండి అయిదొందల నోటు తీసి ఆమె చేతిలో పెట్టాడు.

సావిత్రి గింజుకుంటూ అతని నుండి

విడిపించుకొని దూరంగా జరిగి, ''అమ్మగారు గుడి నుండి వచ్చే వేళ యింది!'' అని వెళ్ళి వాకిట్లో గడపమీద కూర్చుంది.

మరో అయిదు నిముషాల్లో కుమార్ భార్య వచ్చింది. ఆమె వెనకే తనూఇంట్లోకి నడిచింది సావిత్రి!

''అమ్మగారూ! బాబుగారికి నేను కావాలట! ఒప్పుకోమంటారా?'' అని అడిగింది నవ్వుతూ!

''ఏమిటే నువ్వు మాట్లాడేది?'' కోపంగా ప్రశ్నించింది కుమార్ భార్య!

''నిజమే చెబుతున్నానమ్మగారూ! కావాలంటే ఈ చీర చూడండి. దీన్ని నేను కట్టుకుంటే మీకంటే వందరెట్లు అందంగా వుంటానట! పైగా అయిదొందలు డబ్బు కూడా ఇచ్చారు'' అని చీర డబ్బు చూపించింది సావిత్రి!

జరిగిందేమిటో అర్థం చేసుకున్న కుమార్ భార్య సావిత్రిని మెచ్చుకోలుగా చూసింది!

''మళ్లీ ఆయన నీజోలికి రాకుండా నేను గడ్డిపెడతాను గానీ, ఇది మన సులో పెట్టుకొని పని మానెయ్యకు!'' అని చెప్పింది.

సావిత్రి నిష్కల్మషంగా నవ్వుతూ, ''ఈ మాత్రానికే పనిమానేసేటంత పిరికి గొడ్డుని కాదులెండి. ఈ దెబ్బతో బాబుగారు జన్మలో నాజోలికి రారనుకొంటాను'' అన్నది.

బెడ్‌రూంలో నుండి ఈ సంభాషణ అంతా ఆలకించిన కుమార్ స్పృహ తప్పి పడిపోయాడు!

మరోస్పీడ్ బ్రేకర్ కథ.

★ ★ ★

''రాగిణీ! ప్రక్కవాటాలోకి ఎవరో దిగారు. గమనించావా?'' భార్యను ప్రశ్నించాడు గిరీశం!

''లేదండీ! ప్రొద్దున్నుంచీ పనితో ఒకటే సతమతమవుతున్నాను'' బదులిచ్చింది రాగిణి!

''నీకంత చురుకుదనం ఎక్కడ ఏడ్చిందిలే! నేను గమనించాను. ఇద్దరు పిల్లలు కూడా వున్నట్లున్నారు వాళ్లకి. అయినా ఆవిడ కన్నెపిల్లలా ఎలా పిటపిట లాడుతున్నదో తెలుసా? వెరీ సెక్సీఫిగర్'' అని చెప్పాడు గిరీశం భార్యతో.

''ఈ మనిషి ఈజన్మకు మారడు'' అనుకుని బాధగా తలకొట్టుకుంది రాగిణి!

చుట్టుప్రక్కల ఇళ్లల్లోని ఆడవాళ్లని అదే పనిగా గమనించడం, వాళ్లని గురించి రకరకాల కామెంట్స్ చేయడం, వాళ్లతో పరిచయాలు పెంచుకోవాలని ప్రయత్నించడం గిరీశం హాబీలు. ఈ కారణంగా భర్తను గురించి ఇతరులు ఎంత చులకనగా మాట్లాడుకుంటున్నదీ, తను ఎంతగా నవ్వులపాలవుతున్నదీ రాగిణికి అనుభవైకవేద్యం. ఎన్నిసార్లు చెప్పినా వినిపించుకోడు. ఆ అలవాటు మానుకోడు. అదే చాలా బాధగా వుంటుంది రాగిణికి!

''కొత్తవాళ్లు రాగానే పరిచయాలు చేసుకోవడం, వాళ్లకేం కావాలో చూడటం సంస్కారం. అంతేకాదు. ఇరుగుపొరుగుగా మన బాధ్యత కూడా. వెళ్లి పలకరించు!'' భార్యను తొందరచేశాడు గిరీశం!

''సంస్కారం గురించి ఈ మనిషి మాట్లాడుతున్నాడు!'' అంటూ మనసులోనే చీదరించుకుంది రాగిణి!

ఇంతలో ఆవిడే ఇంట్లోకి వచ్చింది! రాగిణిని చూసి పలకరింపుగా నవ్వి, ''హలో! నాపేరు శ్రావణి. ప్రొద్దున్నే మీ ప్రక్కవాటాలోకి దిగాం! పెరుగుతోడు బెట్టటానికి కొంచెం మజ్జిగ ఇవ్వగలరా!'' అని అడిగింది.

రాగిణి గిన్నె పట్టుకొని లోనికెళ్లింది.

గిరీశం అవకాశం వదులుకోకుండా ఆమెతో సంభాషణలోకి దిగాడు. తన గురించీ, తన భార్య గురించీ వివరాలన్నీ ఏకరువు పెట్టాడు.

''మీ వారు ఏం చేస్తుంటారు? మీరూ జాబ్ చేస్తున్నారా? ఇంతకు ముందు ఎక్కడుండేవారు?'' అంటూ రకరకాల ప్రశ్నలు గుప్పించాడు.

వంటింట్లోవున్న రాగిణికి ఇవన్నీ వినిపిస్తున్నాయి!

'బొత్తిగా పరిచయం లేని వ్యక్తితో, పైగా స్త్రీతో, ఈయనకి అంత చొరవ ఏమిటో! సిగ్గులేకుంటే సరి' అనుకుంటూ మజ్జిగ గిన్నెను తెచ్చి శ్రావణి చేతికి అందించింది.

శ్రావణి బయల్దేరుతూ గిరీశం వంక చూసి, ''మీ ప్రశ్నలన్నింటికీ సాయంత్రం ఆఫీసు నుండి వచ్చాక మా శ్రీవారు జవాబు చెబుతారు లెండి! మీలాగే ఆయన కూడా కాస్త వాగుడుకాయ'' అని చురక అంటించి వెళ్లింది.

★ ★ ★

''ఏమండీ! మీరు గమనించారో లేదో ప్రక్క వాటా ఆయన హిందీ సినిమా హీరోలా ఎంత అందంగా వున్నాడో!'' ఒకరోజు భర్తతో అన్నది రాగిణి.

భార్య మాటలకు గిరీశం మనసు భగ్గుమంది!

''వాడు ఎలావుంటే నీకెందుకే?'' అని గద్దించాడు భార్యని.

రాగిణి అమాయకంగా ముఖం పెట్టి, ''మీరేకదండీ తరచూ అంటూ వుంటారు ఇరుగుపొరుగుని గమనిస్తుండాలని!'' అన్నది.

నాలుగు రోజుల తరువాత బెడ్‌రూంలో!

''ఏమండీ! ప్రక్కవాటాలోని ఆయన చాలా చమత్కారంగా మాట్లాడతాడండీ!'' అని చెప్పింది రాగిణి భర్తతో ముసిముసి నవ్వులు చిందిస్తూ!

''ఏమన్నాడేమిటి? అయినా వాడితో నువ్వెందుకు మాట్లాడావు?'' కోపంగా అరిచాడు గిరీశం!


''మధ్యాహ్నం టూర్ నుండి అతను ఇంటికొచ్చేసరికి వాళ్లావిడ ఇంట్లో లేదండీ! మర్యాదకోసం ఇంట్లోకి పిలిచి కూర్చోమన్నాను. ఆకలిగా వున్నాడేమోనని భోజనం కూడా వడ్డించాను. నావంట అద్భుతంగా వుందని తెగ మెచ్చుకున్నాడనుకోండి!'' సంతోషంగా చెప్పింది రాగిణి!

నోట మాట రావటం లేదు గిరీశానికి. నిలువు గుడ్లేసుకుని భార్యను చూస్తూండిపోయాడు.

''గిరీశంగారికి మీరు ద్వితీయ కళత్రమా అని అడిగాడండీ నన్ను! ఎందుకలా అడుగుతున్నారు అని నేను తిరిగి ప్రశ్నించాను. మీ ఇద్దరికీ చాలా తేడా కనిపిస్తుంటే అలా అనుకున్నానండీ! మీరేమో కాలేజీ అమ్మాయిలా స్మార్ట్‌గా, చలాకీగా వున్నారు. మీవారేమో మీకంటే పాతికేళ్లు పెద్దవారిలా అగుపిస్తారు అన్నాడండీ! నిజంగా నేనంత బాగుంటానా అండీ! మరి మీరెప్పుడూ చెప్పనే లేదు'' అని గిరీశం దగ్గర గారాలు పలకబోసింది రాగిణి!

''చాల్లే సంబరం! నోర్మూసుకొని పడుకో!'' అని భార్యను కసిరాడు గిరీశం.

ఆ రాత్రంతా గిరీశానికి నిద్రకరువైంది.




మరో రెండు రోజుల తర్వాత వేరే ఇల్లు చూసుకుని అందులోకి మారిపోయాడు గిరీశం! ఆ తర్వాత అతనెప్పుడూ పరాయి ఆడవాళ్లవంక చూడటం గానీ, కామెంట్స్ చేయడం గానీ రాగిణి గమనించలేదు!

తను చెప్పిన అబద్ధాల ప్రభావం భర్త మీద ఇంత త్వరగా కనిపించి తను ఆశించిన ఫలితాన్ని ఇవ్వటం రాగిణికి ఎంతో ఆనందాన్ని కలుగచేసింది!

ఇది ఇంకో రకం స్పీడ్ బ్రేకర్.

★